గంగపట్టణాన్ని దార్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గంగ పట్నం విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుభంతో ఘన స్వాగతం పలికారు. చామండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అమ్మవారి ఆశీస్సు లతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గంగపట్నాన్ని ప్రముఖ పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. చామండేశ్వరి అమ్మవారి ఆలయంలో మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మవారి మహా కుంభాభిషేకం సందర్భంగా వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 3 ఫిబ్రవరి, 2025. 4 పేజీలు

సముద్రంలో ఈతకు వెళ్లి

విద్యార్థి మృతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని నేలటూరు పాలెం సముద్ర తీరంలో ఉన్న ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ పంపు హౌస్ సమీపంలో నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజ్‌లో చదువు తున్న విశాఖపట్నంకి చెందిన షణ్ముఖ నాయుడు (18) సముద్రంలో మునుగుతూ మరణించిన సంఘటన ఆదివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు కు విశాఖపట్నంకి చెందిన మృతుడు షణ్ముఖ నాయుడు నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాల నందు మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ ఫోర్స్ చదువు తున్నాడు. ఆదివారం సెలవు కావడంతో తోటి విద్యార్థులతో కలిసి నేలటూరు పాలెం సముద్ర తీరంలో ఈత కొట్టడానికి వెళ్లారు. అయితే సముద్రంలో మునుగు తుండగా మృతుడు షణ్ముఖ నాయుడు సముద్రంలో కొట్టుకుపోయాడన్నారు. అలాగే మరో నలుగురు విద్యార్థులు కూడా సముద్రంలో మునిగిపోతుండగా స్థానిక మత్స్యకారులు ఆ నలుగురిని రక్షించాలని పోలీసులు తెలిపారు. మృతుడు మృత దేహం సాయంత్రం ఐదు గంటల వరకు ఎంత గాలించిన దొరకకపోవడంతో, చీకటి పడడంతో వెతకడం నిలిపివేసామని ఉదయాన్నే తిరిగి అతని మృతదేహం గాలించడం జరుగుతుందని స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు.

దొరతోపు గిరిజన కాలనీవాసులకు అండగా ఉంటాం

కాలనీని సందర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:: గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.సిపిఎం రాష్ట్ర మహాసభలకు నెల్లూరు విచ్చేసిన సందర్భంగా రామకృష్ణ శనివారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో దొరతోపు గిరిజన కాలనీ సందర్శించి అక్కడ గిరిజనుల యొక్క స్థితిగతుల గురించి తెలుసుకున్నారు గత 30 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో ఉంటున్న గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ప్రభుత్వం తగిన వసతులు ఏర్పాటు చేయకపోవడంతో గిరిజనులు అక్కడ ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని నిత్యం ఆ ప్రాంతాల నుండి వారు నెల్లూరు నగరంలో పలు ప్రాంతాలకు పాచి పనులు చేసుకునేందుకు ఉదయం వెళ్లి రాత్రికి తిరిగి ఇల్లు చేరుకుంటామని అయితే తమ ఈ ప్రాంతంలో ఉండేందుకు అవసరమైన వసతులు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు కోరిన ఎందరో అధికారులు చుట్టూ తిరిగిన తమకు ఏమి న్యాయం జరగలేదని వారు రామకృష్ణ ముందు వాపోయారు దీనిపైన స్పందిస్తున్న రామకృష్ణ ఈ ప్రాంతానికి సంబంధించిన వివరాలన్నీ తీసుకొని తాను అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి మీకు అందరికీ తగిన న్యాయం చేస్తారని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మీకు పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టించేందుకు కృషి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా12వ డివిజన్ లోని మంగళ దిబ్బ గిరిజన కాలనీలో కొన్ని సంవత్సరాల నుండి దాదాపు 314 కుటుంబాలుపూరి గుడిసెలు వేసుకొని సర్వేనెంబర్ 242 సర్వే పెన్నా నది పోరంబోకు లలో నివాసముంటున్న గిరిజనలందరూ నిత్యంపట్టణంలో పనులు చేసుకుంటూ పెన్నా లో చేపల వేట ప్రధాన వృత్తిగా వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. అయితే వారికి ఇప్పటివరకు పక్కా గృహాలు కట్టుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వక పోవటం చాలా బాధాకరం అని తక్షణం ప్రభుత్వమే వారికిగృహాలను నిర్మించి ఇవ్వాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడమే కాక ఈ ప్రాంతంలో మీకు అవసరమైనటువంటి ఇళ్లతో పాటు విద్యుత్ సౌకర్యం కూడా కల్పించాలని సిపిఐ పక్షాన కోరడం జరుగుతుందని రామకృష్ణ వారికి హామీ ఇచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శిదామ అంకయ్య మాట్లడుతూ గిరిజనులు సమస్యలు పట్ల సీపీఐపోరాటం చేయడానికి సిద్ధంగాఉందని అన్నారు.నెల్లూరు సిపిఐ నగర కార్యదర్శి అరిగేల నాగేంద్ర సాయి మాట్లడుతూ పేద ప్రజలకు కనీస అవసరాలు ఏర్పాటు చేయటంలో ప్రభుత్వం తక్షణం తగిన శ్రద్ధ చూపాలని అదేవిధంగా టీట్కో గృహాలలోకి ఎవరు రావడం లేదని అన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే ఆ గృహాలలో అవసరమైన వసతులు ఏర్పాటుచేసిఇల్లు లేని గిరిజనులకులకు వాటిలో కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్నికోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమణయ్యసిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు,గిరిజనులు సంక్షేమం సంఘం జిల్లా చైర్మన్ బి ఎల్ శేఖర్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి మున్నా,ఏఐటియూసి,మహిళా సంఘం నాయకులు, ప్రజా నాట్య మండలి,గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నగర కమిషనర్‌ను వదిలే ప్రసక్తే లేదు :కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ కోర్టు ఆదేశాలను కూడా ఉల్లంఘించారు.5వ తేదీ కమిషనర్ స్వయంగా కోర్ట్ కుహాజరుకావాలని హైకోర్టుఆదేశాలు జారీ చేసింది నిబంధనలకు విరుద్ధంగా బాలకృష్ణారెడ్డి భవనాన్ని కులదోసారునెల్లూరు నగరంలో ఇంకో కమిషనర్ అయితే రాజీనామా చేసి వెళ్లిపోయేవారు. కోర్ట్ లో కమిషనర్ నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు మంత్రి నారాయణ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారువైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న నేతలు, అనుచరులపైదాడులు చేస్తున్నారుమంత్రి నారాయణఎన్నిరోజులురాజకీయాల్లో ఉంటారో తెలియదు.వైసీపీ నేత బాలకృష్ణారెడ్డి భవనాన్ని కూల్చివేయడం దుర్మార్గం బాలకృష్ణారెడ్డి భవనాన్ని కూల్చివేయడం వెనకాల నెల్లూరు నగర కమిషనర్ అన్యాయంగా వ్యవహరించారు గత 50 సంవత్సరాలుగా అక్కడ బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు.మంత్రి నారాయణ గతంలో కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు బాలకృష్ణారెడ్డి నివాసం అక్కడున్న సంగతి నారాయణకు తెలియదా? ఖాళీ స్థలాల్లో యజమానులు పనులు కట్టకుండా ఉంటే నెల్లూరు నగర కమీషనర్ అక్కడ ఆ భూమిని స్వాధీనం చేసుకుందామని బోర్డులను పెట్టడం దుర్మార్గం.మంత్రి నారాయణ పిచ్చి పట్టిన వాడిలా లాగా పరిపాలన సాగిస్తున్నారు.అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు.తప్పు చేసిన అధికారులను వదిలే ప్రసక్తే లేదు.వైసిపి నాయకుడు భవనాన్ని కూల్చి వేయడం వల్ల మంత్రి నారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ అప్రతిష్ట మూట కట్టుకుంది. పిచ్చోడి చేతిలో రాయిలాగా నెల్లూరులో పరిపాలన సాగుతోంది అని కాకాణి అన్నారు. ఇప్పటికైనా మంత్రి నారాయణ తన పద్ధతి మార్చుకొని నగర అభివృద్ధికి పాటుపడలేతప్ప వైసిపి కార్యకర్తలను అన్యాయంగా కేసులలో ఇరికించడం వారి భవనాలను కూల్చడంలో చూపుతున్న శ్రద్ధ నగర అభివృద్ధిలో చూపాలని ఈ సందర్భంగా కాకాణి నారాయణ ను హెచ్చరించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర ఇంచార్జ్ ఎంఎల్సి పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పలువురూ కార్పొరేటర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సూచనల మేరకు నడుచుకుంటాం

మీడియా సమావేశంలో పేర్కొన్న కావలి రియల్ ఎస్టేట్ యజమానులు

విశాలాంధ్ర- కావలి: కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనల అనుగుణంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం కట్టాల్సిన డబ్బులు కడతామని, శాసనసభ్యుల దిశ నిర్దేశం మేరకు నడుచుకుంటామని కావలి రియల్ ఎస్టేట్ యజమానులు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక కలయిక కళ్యాణ మండపంలో రియాల్టర్లు మన్నెమాల సుకుమార్ రెడ్డి, వేముల కేశవుల నాయుడు, ఈతముక్కల బాల మురళీధర్ రెడ్డి, కాటా శ్రీనివాసులు రెడ్డి, జానిగార్ల మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మన్నెమాల సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రియల్ ఎస్టేట్ యజమానులను పూర్తిగా వాడుకుని సర్వ నాశనం చేసాడని తెలిపారు. మేము లేఔట్లు వేసిన స్థలంలో కొంత కాలువలు అసైన్మెంట్ భూములు కలిసింది వాస్తవమేనని, ఆ అసైన్మెంట్ భూములను కూడా రైతుల దగ్గర నుంచి కొనుక్కోవడం జరిగిందన్నారు. మేము వేసిన లేఔట్ లో అప్పటి ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లేఅవుట్లు వేయటం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బులు

ఎమ్మెల్యే సూచనల మేరకు నడుచుకుంటాం

(మొదటి పేజీ తరువాయి) చెల్లించి నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మా రియల్ ఎస్టేట్ యజమానుల దగ్గర నుంచి ఒక్క పైసా కూడా తీసుకోలేదని, ఏ దేవుడి దగ్గర కైనా వచ్చి ప్రమాణం చేస్తామని వారందరూ ముక్తకంఠంతో తెలిపారు. మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చౌకబారు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే పై నిందలు వేయటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కావలిలో అవినీతి అక్రమాలకు సామ్రాట్ గా ఖ్యాతి గడించిన అవినీతి సామ్రాట్ ప్రతాప్ కుమార్ రెడ్డికే ఆ ఘనత దక్కుతుందని అయన తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బాగా వాడుకొని వారు డబ్బులను ఎలక్షన్లలో ఖర్చుపెట్టించి ప్రభుత్వం మారిన తర్వాత వదిలి వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మాజీకి కప్పం కట్టి మేము వ్యాపారం చేయటం జరిగిందన్నారు. ఒక ఎకరా లేఅవుట్ వేస్తే ఆయనకు పంపించాల్సిన కమిషన్ పంపిస్తేనే వ్యాపారం చేసుకోవటానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటి అవినీతి శాసనసభ్యుల దగ్గర ఇంతకాలం పని చేసినందుకు సిగ్గుపడుతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావలిలో అవినీతి అక్రమాలకు పూర్తిగా మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిదే పూర్తి బాధ్యత అని అన్నారు. నా చేత చేయించిన అవినీతి అంతటికి కర్త కర్మ క్రియ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డినని బలంగా చూపుతున్నానన్నారు. ఈ విషయంలో ఏ దేవుడి దగ్గర కైనా వచ్చి ప్రమాణం చేస్తానని తెలిపారు. మాజీ చేసిన అవినీతి అక్రమాలకు మేము ఈరోజు బాధపడటమే కాకుండా అన్ని విధాల సర్వ నాశనం అయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర భారీగా దండుకుని బెంగళూరులో పెద్ద సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నా ఘనుడు మాజీ శాసనసభ్యులను ధ్వజమెత్తారు. కావలికి పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన ఒక్క అభివృద్ధి చేయని అవినీతి సామ్రాట్ ఉన్నాడంటే అది రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కే ఆ ఘనత దక్కుతుందన్నారు. ఆయన ఎమ్మెల్యేగా చేస్తున్న కాలంలో అన్ని వర్గాల ప్రజలను,వ్యాపారస్తులను నిలువునా నాశనం చేసిన అవినీతి నాయకుడు మాజీ అని కావలి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ రియల్ ఎస్టేట్ వెంచర్లలో ఎవరైనా ప్లాట్లు కొనుక్కొని నష్టపోయినట్లయితే వారికి మరొక ప్లాట్ ఇచ్చి న్యాయం చేస్తామని విలేకరుల సమక్షంలో హామీ ఇచ్చారు. గతంలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వల్ల మేము చేయరాని తప్పులు చేయటం జరిగిందని, వాటిని సరిదిద్దుకొని, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సూచనల మేరకు నడుచుకుని ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బులు కట్టి వ్యాపారం చేసుకుంటామన్నారు. ఏమైనా తప్పులు చేసి ఉంటే క్షమించాలని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి పత్రిక ముఖంగా రియల్ ఎస్టేట్ యజమానులు కోరారు.

పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఫిబ్ర వరి 7వ తేదీన హైదరాబాదులో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ల క్షల డప్పులు వేల గొంతుల కార్యక్ర మానికి మండలంలోని మాదిగ యు వకులు పెద్దలు మేధావులు మాదిగ బిడ్డల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి మగ్రామం నుండి ప్రతి పల్లె నుండి ప్రతి మాదిగ బిడ్డా సంకలో డప్పు తగిలించుకోని హైదరాబాద్ కు తరలి రావాలని కోరుతు రాపూరు మండల కార్యాలయ ప్రాంగణంలో మాదిగ చలో హైదరాబాద్ అంటు గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఇంచార్జ్ చింతకుంట అంకయ్య మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు పచ్చిగల ప్రేమ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు మం గళపురి వెంకటేష్ (బాదుషా)మాది గ, మండల నాయకులు పచ్చిగళ్ళ వెంకటరమణయ్య మాదిగ, పచ్చి గళ్ళవిజయ్ మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం చేయడం అభినందనీయం

విశాలాంధ్ర -కావలి: నెల్లూరు జిల్లా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కావలి పట్టణం ఇందిరా నగర్ నివాసులు వడ్డి.వెంకటేష్-సంతోషం దంపతుల వృత్తి రీత్యా హైదరాబాదులో నివసిస్తున్న వారి కుమారుడు వడ్డి.చైతన్య పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మరియు సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు పి ఐ జాఫర్ ఖాన్ ,దాతలు వడ్డి. వెంకటేష్ , సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథి పి ఐ జాఫర్ ఖాన్ మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థుల మధ్య కుమారుడు వి.చైతన్య పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన దాత వడ్డి. వెంకటేష్ కి అభినందనలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. పేద పిల్లలకు మంచి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వడ్డి.చైతన్య కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.ఆ భగవంతుడు చైతన్య గారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్పూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు

సామాన్యులు, రైతు-కూలీ, కౌలు రైతులకు ప్రయోజనం చేకూరని బడ్జెట్

విశాలాంధ్ర -రాపూరు : రైతుకూలీ, కౌలు రైతులకు, ప్రయేజనం చెకూరని బడ్జెట్,సంపన్నులు,కార్పొరేట్ శక్తు లకు మేలు చేసె కెంద్ర బడ్జెట్ అని, ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయమని సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య తెలిపారు.వికసిత్ భారత్ 2047 లక్ష్యమంటూ నిర్మా లా సీతారామన్ ప్రవేశ పెట్టిన 20 25-26 బడ్జెట్ (50,65,345 కోట్లు) సంపన్నులకు,కార్పొరేట్ శక్తులకు మేలు చెసెదె తప్ప సామాన్యులకు, రైతుకూలీలకు,కౌలు రైతులకు ఏ ప్రయేజనం లేదని పోలయ్య విమ ర్శించారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ మరోసారి రాష్ట్ర ప్రజల అంశాలను అండి యాసలు చెందని,విభజన హామీలను ప్రక్కన పెట్టి, రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించిందని, విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూ నివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, వెనుక బడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధా ని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే లేదు. నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. దేశంలో నూటికి 70 శా తం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయానికి కేవలం 2.51 శాతం (1,71,437 కోట్లు) కేటా యించి చేతులు దులుపుకున్నది. ఎరువుల సబ్సిడీలో 3,412 కోట్లకు కోత విధించింది. వ్యవసాయ కూ లీలు, కౌలు రైతుల గురించి బడ్జెట్లో కనీస ప్రస్తావనే లేకుండా పోయింది. అంతేకాకుండా పంటలకు గిట్టుబా టు ధరలు, కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో జాడే లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2020-21 బడ్జెట్లో 1,11,170.86 కోట్లు కేటాయిస్తే నేటి బడ్జెట్లో 86 వేల కోట్లు మాత్రమేకేటా యించడం గ్రామీణ ప్రజల ఉపాధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి తేటతెల్లం అవుతున్నది.విద్య, వైద్య రంగాలకు సైతం అరాకొర నిధులే కేటాయించారని తెలిపారు. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి, సామాన్యులకు ఒరిగిందేమీ లేదు. ఇది అంకెల గారడి బడ్జెట్ మాత్ర మేనని అన్నారు.పోలవరం ప్రాజెక్టు కు ఈ బడ్జెట్లో 5,396 కోట్లు కేటాయి స్తే నిర్వాసితుల పరిహారం, పునరా వాసం గురించి కనీస ప్రస్తావనే లేదు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47 వేల కోట్లు విలువ చేసే వాటాలను ప్రైవేటు,కార్పొరేట్ శక్తులకు విక్ర యించాలని నిర్ణయించింది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్నదని. పేదలు, యువత, రైతులు , మహిళలకు ప్రత్యేక ప్రాధా న్యమంటూనే బడ్జెట్లో మాత్రం వారి కి మొండి చేయి చూపారని. కార్పొ రేట్లకు మాత్రమే ప్రయోజనం చేకూ రే బడ్జెట్ ఇదనివిమర్శించారు.వ్యవ సాయ రంగానికి బడ్జెట్లో అధిక నిధు లు కేటాయించాలని, ఆంధ్ర రాష్ట్రా నికి సంబంధించి విభజన హామీల అమలుకు తగిన నిధులు కేటాయిం చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశిన సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య తెలియజెసారు.

జనసేన సభ విజయవంతం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో మొదటి జనసేన సభ విజయవంతం గా జరిగింది. స్థానిక జడ్పీ హైస్కూల్ సమీపం లో ఆదివారం జరిగిన జనసేన సభకు విశేష స్పందన లభించింది జన సైనికుల ర్యాలీ తో సోమల మండలంలోని కాకుండా పుంగనూరు నియోజక వర్గం అంతా జన సైనికుల ఆనందోత్సవాలతో ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. ఈ సభ లో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ పెద్దిరెడ్డి శకం ముగిసిందని అడవి దొంగ అని జైలుకు పంపడం దగ్గర్లోనే ముహూర్తం పెట్టామని చెప్పారు తంబళ్లపల్లి మదనపల్లి పుంగనూరు పులిచెర్ల తిరుపతి పలుచోట్ల చెరువులు బినామీ పేర్లతో భూములు అక్రమ ఆస్తులు సంపాదించారని బినామీ పేర్లతోనే కొనసాగుతున్నాయని అతి తొందర్లోనే కూటమి ప్రభుత్వం బినామీ భూములను పేదలకు పంచటం ఖాయమని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు చెందిన భూములను కూడా స్వాధీన పరుచుకుంటారని తెలిపారు రాబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీతో జనసేన పార్టీలో కాబోయే ఎమ్మెల్యే వేణుగోపాల్ రెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో జిల్లా స్థాయిలోనూ జన సైనికుల జనంలోకి తీసుకురావడంలో ముందంజగా పార్టీ అభివృద్ధి నియోజక వర్గస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు ఆలయాలు స్కూల్ పిల్లలకు పుస్తకాలు బట్టలు ఉచిత వివాహాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలాంటి వ్యక్తి జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యేగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు మాట్లాడుతూ పెద్దిరెడ్డి చేసిన అరాచకాలను ఇక్కడ ఎవరిని అడిగినా చెప్తారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చదలకు చెందిన శివ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎక్కువ చైర్మన్ వెంకట్ రెడ్డి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

విశాలాంధ్ర-అనంతసాగరం : నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ ప్రజలు కొనియాడారు. వివరాల్లోకివెలితే అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామంలో ఆదివారం హెల్పింగ్ హార్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆర్ వెంకటరమణారెడ్డి, 108 పైలెట్ చింతగుంట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో డి ఎస్ ఆర్ న్యూరో కేర్ సాకారంతో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలనుండి విశేష స్పందన లభించినది. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ దువ్వూరు దయాకర్ రెడ్డి,డాక్టర్ బి సుధాకర్ వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండలంలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని హెల్పింగ్ హార్ట్ అసోసియేషన్ సభ్యులను, డి ఎస్ ఆర్ న్యూరో కేర్ వైద్యులను ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్ సభ్యులు బొమ్మిళ్ళ మురళి, మస్తాన్, ఏటూరు సుధాకర్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం కందూరు లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1989..1990 చదివిన60 మంది విద్యార్థిని విద్యార్థులు వారి వారి భార్య లు, భర్తలు ఆదివారం కందూరు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం తమ తమ గురువులు ను ఆహ్వానం పలికి జ్యోతి ప్రజ్వలన గావించి వారి పాద పద్మ ములు పూజలు నిర్వహించి వారి ఆశీర్వాదములను పొందారు, ఆతర్వాత అందరు సంతృప్తి చెందారు. అలాగే అందరు విందు వినోదలతో తమ యొక్క చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. వీరి గుర్తుగా త మ గురువులైన రాయప్ప రెడ్డి, పాపిరెడ్డి, కుశలన్న, సహదేవ రెడ్డి, విజయకుమారి లకు శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రతిమ ను, దుస్సాలువ తో పూర్వ విద్యార్థులు సత్కరించారు. పాఠశాలకు వాల్ క్లాక్ ను అందజేశారు. అలాగే పాఠశాలలో తమ గుర్తుగా మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు, అలాగే చిత్తలూరు సురేష్ బాబు వాసవి క్లబ్ తరపున శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయలక్ష్మి, లక్ష్మణ్, జయ ప్రకాష్, సుజాద్ అలీ ఖాన్, సి. రమేష్ రెడ్డి, కుమార్, రెడ్డెప్ప, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి మరింత కేటాయింపు అవసరం
- విద్యకు 2.54 శాతం మాత్రమే



విశాలాంధ్ర - కొండాపురం :: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో 2025 - 26 సంవత్సరానికి విద్యారంగానికి రూ 1.28 లక్షల కోట్లు కేటా యింపు చేశారు. దీనిపై సీనియర్ ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తన అభిప్రాయం ఈ విధంగా తెలియజేస్తున్నారు. విద్యారంగానికి కేటాయించిన రూ. 1,28,639 లక్షల కోట్లలో పాఠశాల విద్యకు రూ. 78, 572 కోట్లు, ఉన్నత విద్యకు రూ.50,067 కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా 50వేల అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలు మెరుగవుతాయి. కొత్తగా ప్రవేశపెట్టనున్న 'భారతీయ భాషా పుస్తక్' పథకం ద్వారా పాఠ్యపుస్తకాలను అన్ని భారతీయ భాషల్లోకి డిజిటలైజేషన్ చేయడం ద్వారా విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని విస్తృతపరచుకోవచ్చు . భారత్ నెట్ ప్రాజెక్టు విస్తరించడం ద్వారా మరికొన్ని పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రానుంది. పీఎం ఇంటర్న్ షిప్ పథకం విస్తరణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. కృత్రిమ మేధ ప్రాధాన్యతను గుర్తించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఏఐ ఏర్పాటుతో విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. మొత్తం బడ్జెట్ నిధులలో విద్యారంగానికి కేవలం 2.54 శాతం మాత్రమే కేటాయించారు. విద్యకు మరిన్ని కేటాయింపులు అవసరం.

రథసప్తమికి పెంచలకోనలో విశేష పూజలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రంలో స్వయం భువుగా వెలసిన శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం నందు ఈనెల 4వ తేదీ మంగళవారం రథసప్తమి సందర్భంగా సేవలు జరగనున్నాయని, ఉదయం శ్రీవారికి అభిషేకం, సప్తవాహన సేవలతోపాటు చక్రస్నానం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరగనున్నాయని. భక్తులు పెంచలకోన క్షేత్రమునకు విచ్చేసి రథసప్తమి వేడుకలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసా దాలు స్వీకరించి. శ్రీ స్వామి. అమ్మవార్ల కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని డిప్యూటీ కమిష నర్ మరియు కార్యానిర్వాహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎంపి కాట్వా) రాష్ట్ర క్యాలెండర్ , నెల్లూరు జిల్లా పాకెట్ డైరీ లను మంత్రి పొంగూరు నారాయణ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు కంటే వెంకటరమణి ని మంత్రి నారాయణ ఘనంగా సన్మానించారు. అనంతరం నారాయణని ఘనంగా సన్మానించారు .నూతన రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాట్వా అధ్యక్షులు పేరూరు ఫణీంద్ర కుమార్, రాష్ట్ర ఫౌండర్ ఉపాధ్యక్షులు చెన్నకేశవుల రమేష్ బాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం సుబ్బారావు నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు వడ్ల విష్ణు మోహన్ రావు అధ్యక్షులు దోర్నాల వెంకట రామ మోహన్ ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి. హజరత్తయ్య ట్రెజరర్ కోట అనిల్ కుమార్ నాయుడు .జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర అడహక్ కమిటి మెంబర్ గునుకుల శివయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లగండ్ల మురళీకృష్ణ దర్శి వెంకటేశ్వర్లు సంచుల వెంక టేశ్వర్ పాపిశెట్టిజానకిరామ్ కావలి నియోజకవర్గం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పర్వత రెడ్డి సుధాకర్ తిరుమల శెట్టి లక్ష్మీనారాయణ మరియు రామా రావు. ఐ.రామ్మోహన్ రావు గాదిరెడ్డి మురళి నెల్లూరు రూరల్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శెట్టిపల్లివీర రవీంద్రబాబు పోటుగారిసుమన్ మరియు పరుచూరి అమరేంద్ర టింకు బాబు చెరుకూరు హరికృష్ణ మరియు ఆత్మకూరు అధ్యక్షులు కొలగాని పెంచలయ్య జిల్లా అన్ని నియోజకవర్గాల ఏపీ కాట్వా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

దాట్ల సుదర్శన్ రెడ్డికి అన్యాయం జరిగింది వాస్తవమే

ఆ తప్పును పతాప్ రెడ్డి చేయించారు
సుదర్శన్ రెడ్డి దగ్గర 30 లక్షల రూపాయలు తీసుకొని "మాజీ" అన్యాయం చేసారు
ఏ దేవుడు దగ్గరైన ప్రమాణం చేస్తాను -నీవు చేస్తావా: ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర - కావలి రూరల్ : నన్ను రాజకీయంగా, ఆర్థికంగా వాడుకోవటమే కాదు అవినీతి పరుడుగా ముద్ర వేసి నన్ను మనిషిగా చంపివేశాడని, ఈలాంటి అవినీతి నాయకుడు దగ్గర ఇన్నాళ్లు పనిచేసినందుకు సిగ్గు పడుతున్నానని వైసిపి నాయకులు మన్నెమాల సుకుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం స్థానిక కలయిక కళ్యాణ మండపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలసి మన్నెమాల సుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరుకు చెందిన దాట్ల సుదర్శన్ రెడ్డి కావలిలో 2 ఎకరాల లేఔట్ వేయటం జరిగిందన్నారు. కానీ అప్పటి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వల్ల సుదర్శన్ రెడ్డికి అన్యాయం జరిగింది వాస్తవమేనని తెలిపారు. అతనికి జరిగిన అన్యాయంలో నా పాత్ర కూడా ఉందన్నారు. దీనంతటికీ కర్త కర్మ క్రియ అన్ని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దగ్గరుండి నా చేత అవినీతి కార్యకలాపాలు చేపించడం జరిగిందన్నారు. సుదర్శన్ రెడ్డి దగ్గర 30 లక్షల రూపాయలు మాజీ ఎమ్మెల్యే తీసుకోవడం జరిగిందన్నారు. దానికి నేనే సాక్షమని విలేకరుల ముందు వాస్తవాన్ని తెలిపారు. అంతేకాకుండా ఈరోజు సుదర్శన్ రెడ్డి నాతో మాట్లాడినప్పుడు నేను నిజంగానే మనిషిగా చనిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. దినంతటికీ వెనక ఉండి నడిపించిన అవినీతి సామ్రాట్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని జగమెరిగిన సత్యం అని తెలిపారు. ఆయన చేసిన తప్పులకు నన్ను బాధ్యులు చేస్తే ఎంతవరకు కరెక్ట్ అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఈ దిష్టి వ్యాపారం చేసుకునే వారందరి దగ్గర కప్పం కట్టించుకుని బెంగళూరులో తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడని ఎద్దేవ చేశారు. ప్రస్తుతం కావలి అభివృద్ధికి ప్రస్తుత శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఎంతో బాగా చేస్తున్నారని ప్రశంసించాడు. అలాంటి నాయకుడు దగ్గర కావలి ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈరోజు కావలి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధికి బాటలు పడుతుందంటే దానికి ముఖ్య కారణం శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. కావలి ప్రజలకు గొప్ప పాలకుడు కిష్టన్న రూపంలో దొరికారన్నారు. అలాంటి నాయకుడు సూచనల మేరకు మా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అందరు నడుచు కుంటామని, ఆయన సూచనలు సలహాలతో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కట్టాల్సిన డబ్బులు కట్టి నడుచుకుంటామని తెలిపారు. మేము ఏమైనా తప్పులు చేస్తే క్షమించాలని పత్రిక విలేకరుల ముందు శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో వేముల చెన్నకేశవు నాయుడు, జినిగార్ల మహేంద్ర యాదవ్, ఈతముక్కల బాల మురళీధర్ రెడ్డి, కాటా శ్రీనివాసులు రెడ్డి, మీడియేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బడ్జెట్



విశాలాంధ్ర-జలదంకి: సంవత్సరానికి రూ.12 లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేకుండా కేంద్ర బడ్జెట్‌లో వెసులుబాటు కల్పించిందని, పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడు వద్దే శ్రీనాథ్ రెడ్డి అన్నారు. వేతన జీవుల ముఖాల్లో సంతోషపు వెలుగులు నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి భారతీయులందరి తరఫునా కృతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ అని అన్నారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా సాగిందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో రైతులు, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులు రూ.5 లక్షల వరకు రుణం పొందవచ్చని అన్నారు. భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రధానమంత్రి మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యానికి కనీస మద్దతు ధర లభించలేదు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నష్టపోతున్న రైతాంగాని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నెల్లూరు డెల్టా ప్రాంతంలో జరుగుతున్న వరి కోతలను ఆదివారం నాడు పరిశీలించారు ఉమ్మడి జిల్లాలోనీ సూళ్లూరుపేట గూడూరు నియోజ కవర్గం రైతాంగం మద్దతు ధర కోల్పోయి ధాన్యాన్ని అమ్ముకున్నారు. ప్రస్తుతం మన జిల్లాలో డెల్టా ప్రాంతంలో వరి కోతలు ప్రారంభమ య్యాయి .కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 19550 రూపాయలు ఉండగా బిపిటి రకం ధాన్యం పుట్టి 16 వేలకుకే ఎన్ ఎం 17వేల రూపాయలకు రైతుల అమ్ముకుంటున్నారు రైతాంగం ఈ సీజన్లో వ్యవసాయ పెట్టుబడులు కొంత అధికంగానే వ్యయం చేయాల్సి వచ్చింది. కనీస మద్దతు ధర లు లభించకుండానే రైతుల విక్రయాలు జరుగు తుండడం ఆందోళనకరంగా ఉంది అని రమేష్ తెలిపారుకనీస మద్దతు ధర రైతుకు లభించేందుకుగాను ఆర్బికేల ద్వారా కొనుగోలు జరిగేటట్టు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు

వికసిత్ భారత్ వైపు కేంద్ర బడ్జెట్

విశాలాంధ్ర- ముత్తుకూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశాన్ని వికసిద్భారత్ వైపు నడిపించేలా ఉన్నదని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించేలా బడ్జెట్ను రూపొందించింది అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.దేశ సమ్మిళిత అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. 2047 నాటికి మనం అభివృద్ధి చెందిన దేశాల చెంతన భారత్ను నిలిపేందుకు వికసిత్ భారత్ విజన్ ను ప్రకటించడం జరిగింది అన్న రు.2025 -26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ మన దేశానికి వికసిత భారత్ వైపు నడిపేలా ఉందన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులు, మహిళలు ,మధ్యతరగతి ,యువత అభివృద్ధి సంక్షేమం దృష్టితో ఉందన్నారు. 10 లక్షలు విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడం వల్ల సూక్ష్మ ,మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చినట్టు ఉందన్నారు. 5 లక్షల మంది ఎస్సీ ఎస్టీ మహిళ ఆవశ్యక పారిశ్రామిక వేత్తలకు రెండు కోట్లు రుణాలు ఇవ్వడం ద్వారా ఆ వర్గాల్లో ని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందన్నారు.12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట ఇస్తుందన్నారు.పీఎం దన్ ధాన్య యోజన మూలంగా వెనకబడ్డ జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు గిడ్డంగుల నిర్మా ణానికి నీటిపారుదల వ్యవస్థ ఆధునీకరణ రుణ సౌకర్యాలు కల్పన రైతు లకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి ఐదు లక్షలకు పెంచడం స్వాగతం అంశం ఆంధ్ర రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లో కనిపించిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తిచేసే అవకాశం లభించింది పోలవరం ప్రాజెక్టుకు 5936 కోట్లు బ్యాలెన్స్ గ్రాంట్‌గా 12,157 కోట్లు ప్రకటించడం శుభ పరిణామం. విశాఖ ఒక పరిశ్రమ కి 3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంటు పరిరక్షణ ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది అనడానికి మరొక స్పష్టం. విశాఖపట్నం కి 730 కోట్లు ఇవ్వడం ద్వారా కోర్టు సామర్థ్యం పెరుగుతుందన్నారు. 2019 .24 మధ్య రాష్ట్ర పాలన పరమైన ఆర్థిక పరమైన విధ్వంసాన్ని గత ప్రభుత్వం చేసిందన్నారు. బయటపడుతున్న తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్నిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి ధన్యవాదాలు తెలిపారు

కావలిలో పరుచుకున్న మంచు దుప్పటి

విశాలాంధ్ర - కావలి రూరల్ : కావలిలో ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు కమ్మేయడంతో వాహన చోదకులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. రోడ్డుపై ప్రయాణించాలంటే హడలిపోయారు.. మంచు తెరలు దుప్పటిల కమ్మేయడంతో రోడ్డు మంచు దుప్పటిలో కప్పినట్టు కనిపించింది. సూర్యుడు వచ్చిన సైతం మంచు దుప్పటి విడకపోవడంతో రోడ్లపై ప్రయాణించాలంటే వాహన వాహన చోదకులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి కావలిలో ఏర్పడింది. ఎదుటి వాహనం దగ్గరికి వచ్చేంతవరకు వాహనం వస్తుందని తెలియకపోవటంతో ప్రజలు నిదానంగా ఆచి చూచి డ్రైవింగ్ చేయాల్సిన పరిస్థితి సంభవించింది.

విక్రమసింహపురి విశ్వవిద్యాలయం

మెగా సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో ఫిబ్రవరి ఒకటి నుంచి డిగ్రీ మెగా సప్లిమెంటరీ పరీక్షలు మొదలైనాయి. శనివారం ఉదయం మరియు మధ్యాహ్నం జరిగిన ఒకటో సెమిస్టర్ మరియు నాలుగవ సెమిస్టర్ మెగా సప్లిమెంటరీ పరీక్షల్లో మొత్తం 125 మంది విద్యార్థులకు గాను 118 మంది హాజరు కాగా 7 మంది గైహాజరు అయ్యారు .ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రభుత్వం వారు నిర్దేశించిన ప్రకారం కోవిడ్ - 19 నిబంధనలను పాటిస్తూ విద్యార్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతించడం జరిగింది. ప్రతి పరీక్షా కేంద్రంలో మాస్కులు ను తప్పనిసరి చేస్తూ భౌతిక దూరం పాటిస్తూ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పరీక్షల నిర్వాహణాధికారి డా.ఆర్.మధుమతి తెలిపారు.

డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా తహసీన్ ఎన్నిక లాంచనమే

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అభ్యర్థి గా 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్ ఇంతియాజ్ ను ప్రకటించారు. మంత్రి నారాయణ శనివారం తన క్యాంపు కార్యాలయంలో సిటీ కార్పొరేటర్లతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. డిప్యూటీ మేయర్ గా ఉన్న ఖలీల్ గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన చేత డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేయించి బరిలోకి దింపారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ ఎన్నిక అనివార్యమైంది. మూడో తేదీన కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేరు ఎన్నిక జరుగుతుంది. వైసీపీ కార్పొరేటర్లంతా మూకుమ్మడిగా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో ఇక ముగ్గురు నలుగురు మిగిలి ఉంటారు. మంత్రి నారాయణ నిర్ణయంతో డిప్యూటీ మేయర్ పదవికి ఎవరు నామినేషన్ వేసే పరిస్థితి లేదు. తహసీన్ ఇంతియాజ్ ఒక్కరే నామినేషన్ వేస్తారని తెలుస్తోంది. ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించే అవకాశం ఉంది. పోటీపడిన కిన్నెర. ఏడో డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మల్యాద్రి డిప్యూటీ మేయర్ పదవిని ఆశించారు. ఈ మేరకు మంత్రి నారాయణతో, మరో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తో ఆయన పలుమార్లు చర్చలు జరిపారు. అయితే మంత్రి నారాయణ ఆ సీటును మైనార్టీలకే ఇవ్వాలని గట్టిగా నిర్ణయించుకోవడంతో కిన్నెర మల్యాద్రి వెనక్కి తగ్గారు.

సీఎంకి స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే భాగస్వామిగా కూటమి తరపున ప్రచారంలో పాల్గొనేందుకు ఢిల్లీకి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నెల్లూరు పార్లమెంట్ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ను కలిసి మాట్లాడారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తారు. ఇటీవల ఉండవల్లిలోని తన నివాసంలో జరిగిన టీడీపీ ఎంపీల సమావేశంలో సీఎం తన ఢిల్లీ పర్యటనను ధ్రువీకరించగానెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కూడా ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

జాతీయ ఉపాధి హామీ నిధుల ద్వారా

పలు పనులకు ఎమ్మెల్యే ఇంటూరి శంకుస్థాపన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాలనలో గ్రామీణ రోడ్ల కుపట్టణాలతో, గ్రామీణ రోడ్లు అనుసంధానం కావాలనే ఏకైక దృఢ లక్ష్యం దీనికి నిదర్శనమే ఆదివారము ఉదయం 1.20 కోట్లతో ఓ.వి. రోడ్ నుండి మాల్యాద్రి కాలనీ.. మహదేవపురం మధ్య మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో బీటీ రోడ్ నిర్మాణానికి లాంచనంగా శంకుస్థాపన చేశారు.అనంతరం పలుకూరుకు 2. కోట్లతో ఉపాధి హామీ నిధులతో తారు రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇది ఓ.వి. రోడ్ నుండి పలుకూరు వరకు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇరు గ్రామాల్లోని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఈరోజు కూటమి ప్రభుత్వం నిలుపు కున్నదన్నారు. పలుకూరు ప్రజలు తమను ఎన్నికలలో ఆశీర్వదిం చారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తాను కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుండి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నటువంటి పలుకూరు ప్రజలకు త్వరలో రోడ్డు సాకారం కానుండడం ఆనందదాయకమన్నారు. గత వైసిపి.ప్రభుత్వం రోడ్లను విస్మరించిందని, దానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం గ్రామాల అనుసంధానానికై రోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకరిస్తున్నారని, దానిలో భాగంగానే బిపిసిఎల్ కర్మాగారం త్వరలో రానున్నదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.పలుకూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ, గత దశాబ్దాల నుండి రోడ్డుకు నోచుకోని దైన్యాన్ని గమనించి ,ఈ రోజు రోడ్డు నిర్మాణం తలపెట్టనున్న సందర్భంగా మీ మేలు మేము మరువలేమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, మండల అధ్యక్షులు నార్ని రోశయ్య వడ్లమూడిలి సురేష్ ,నెల్లూరు టెలికం బోర్డు మెంబర్ గుర్రం మాల్యాద్రి, తెదేపా సీనియర్ నాయకులు మాదాల మాల్యాద్రి, కాంట్రాక్టర్ గుళ్ళా సుధాకర్ ,చల్లా నాగేశ్వరరావు, ఉన్నం భాస్కరరావు, చదలవాడ కొండయ్య, రఫీ, , వడ్లెళ్ల రవిచంద్ర, పి ఆర్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

బ్రోచర్లను ఆవిష్కరించిన హీరోయిన్

విశాలాంధ్ర -మనుబోలు: హీరోయిన్ ప్రియా హెగ్డే చేతుల మీదుగా బ్రోచర్లు విడుదల చేశారు మండల కేంద్రమైన మనుబోలు లోని పిడూర్ రోడ్ లో హీరోయిన్ ప్రియా హెగ్డే చే ఆదివారం సాయి నగర్ లేఔట్‌ను శ్రియ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా ఘనంగా ప్రారంభించారు. ముందుగా కంపెనీ బాబు అగస్టా మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని కలా ఉంటుందని అలాంటిది తమ కంపెనీలో ప్లాట్ విక్రయిస్తే తల్లిదండ్రులతో సమానంగా భరోసా ఉంటుందని అన్నారు. ప్లాట్ విక్రయిస్తే భావితరాలకు భవిష్యత్తుకు ఒక కుటుంబానికి ఆసరా ఆత్మవిశ్వాసంతో సమానమని అన్నారు. 70 సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ భారత దేశంలో ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని చెప్పారని, ఆ మాటలు గుర్తు చేశారు. 40 ఏళ్లకు ప్లాటు కొంటె 80 వేలకు కొద్ది రోజులకు ధర పెరిగే అవకాశం ఉంటుందని భరోసా కల్పించారు. హైవే కి దగ్గరగా ఉన్న లేఔట్ కావడంతో ప్రతి ఒక్కరూ తమ కంపెనీ లోని ఈ లేఔట్ లో ప్లాట్లు కొనాలని సూచించారు. హీరోయిన్ ప్రియా హద్దే మాట్లాడుతూ ప్రియ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో తాను పాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. 2024లో ఎన్నో విజయాలను సాధించిందని తెలిపారు. అదే విధంగా 2025 లో కూడా విజయ దుందుభి మోగించాలని గూగుల్ లో సెర్చ్ చేస్తే శ్రేయ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందంజలో ఉండేవిధంగా చూసుకో వెళ్లాలని అన్నారు. తాను ఎన్నో షూటింగ్లో ఉన్న శ్రేయ కోసం పనిచేయడంలో సంతృప్తికరంగా ఉన్నానని అన్నారు. ఈ లేవుట్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కంపెనీ ప్రతినిధులకు భూయజమానులు సాయి మోహన్ రెడ్డి, శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు బైక్ ర్యాలీతో హీరోయిన్ కు యువకులు శ్రియ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అదే విధంగా భూ యజమానులు ఒకే ఇచ్చి శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. భోజన వసతి కల్పించారు హీరోయిన్ వచ్చారని తెలుసుకున్న చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తిలకించారు. హీరోయిన్ మాట్లాడిన మాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆమెతో ప్రతి ఒక్కరూ ఫోటోలు దిగి ఫోజులు ఇచ్చారు. అదేవిధంగా ఎస్పై రాకేష్ కూడా ముఖ్యఅతిథిగా విచ్చేసి పాలు పంచుకున్నారు. ఆయన హీరోయిన్ తో కాసేపు పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు ,కాజా పర్వీన్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్

బోర్డ్ మెంబర్‌గా గద్దె వేణు మాధవ్ యాదవ్

విశాలాంధ్ర -కావలి: సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ బోర్డ్ మెంబర్‌గా ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం కేశవరం గ్రామానికి చెందిన గద్దె వేణు మాధవ్ యాదవ్ నియమించబడ్డాడు. దీంతో ఆయన ఈ పదవి రావటానికి కారణమైన బిజెపి నేత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ఆయన కుమారుడు ఆర్ అరుణ్ కుమార్ లను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఆదివారం శాలువాలతో సత్కరించి పూల బొక్కే అందజేశారు. ఆయన గతంలో బిసి యువజన సంఘం లో పనిచేసి ఉన్నారు. ప్రస్తుతం బీసీ లిబరేషన్ టైగర్ ఫోర్స్ జాతీయ అధ్యక్షుడు గా నియమించబడ్డారు. అయితే ఈ పదవి రావటానికి కారణం అయిన మా గురుతుర్యులు ముఖ్యులు బిజెపి నేత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను నా జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని తెలిపారు. అలానే నాకు ఆయన అందించిన సహకారం ఎప్పటికి మరువ లేనని తెలిపారు. నాకు ఇచ్చిన ఇంత పెద్ద భాధ్యత ను కృతనిశ్చయంతో పనిచేసి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య గౌరవం తగ్గకుండా చూసుకుంటానని తెలిపారు.

జూనియర్ కాలేజ్‌లో వసంత పంచమి పూజ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కాలేజ్ మాచవరం రోడ్డు,ఎంసెట్ క్యాంపస్ నందు ఆదివారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాలేజ్ డైరెక్టర్ బెజవాడ నరేంద్ర బాబు విద్యార్థుల సమక్షంలో సరస్వతీ దేవి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు ,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బాల భాస్కర రావు, ప్రిన్సిపాల్స్ షావుల్ హమీద్,ఇర్ఫాన్,తదితర కళాశాల అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.పూజ అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికి అమ్మవారి వద్ద పూజించిన పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేశారు.